# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 18 జనవరి, 2022.

11వ పిఆర్‌సి విషయంలో ప్రభుత్వం నిర్ణయంపట్ల ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల నుండి తీవ్ర వ్యతిరేకత స్పష్టంగా వ్యక్తం అవుతున్నప్పటికీ, మొండిగా అవే ప్రతికూల ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడానికి పూనుకోవడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

ఐఆర్ కన్నా తక్కువగా ఫిట్‌మెంట్ ప్రకటించడమే అభ్యంతరకరం కాగా తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన జివొలు గతంలో ఉన్నదాని కన్నా తక్కువగా హెచ్‌ఆర్‌ఎను నిర్ణయించాయి. సిసిఎను ఏకంగా రద్దు చేశాయి. ఉద్యోగ విరమణ చేసినవారికి అదనపు పెన్షన్‌కు వయో పరిమితి 70 నుండి 80కి పెంచడం అన్యాయం. పిఆర్‌సిని 5 నుండి 10 ఏళ్ళకు పెంచడం కూడా అందరినీ నిరాశపరిచింది. మొత్తంగా ఇది "పే రిడక్షన్ కమిషన్"గా ఉంది తప్ప "పే రివిజన్ కమిషన్" గా లేదు.

కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మినిమమ్ బేసిక్ ఇవ్వకుండా తగ్గించారు. ముఖ్యమంత్రి ప్రకటన కూడా అమలులోకి రాలేదు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అంతకుముందు ఇస్తున్న వేతనాల మీద 30% కాకుండా 25% మాత్రమే పెంచారు. సచివాలయ ఉద్యోగులకు ఎలాంటి బెనిఫిట్స్ కల్పించలేదు.

రికార్డు స్థాయిలో జీవితావసరాల ధరలు, ఖర్చులు పెరిగిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ విధమైన వేతన తగ్గింపు ఉద్యోగుల, ఉపాధ్యాయుల పాలిట పెనుశాపమే అవుతుంది.

వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుని, అశుతోష్ మిశ్రా కమీషన్ నివేదిక ఆధారంగా సంఘాలతో సంప్రదింపులు జరిపి ఆమోదయోగ్యంగా ఉండేవిధంగా వేతన సవరణపై నిర్ణయం తీసుకోవాలని సిపియం ఆంధ్రప్రదేశ్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతోంది.

ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు చేపట్టిన ఆందోళనకు సిపిఐ(యం) పూర్తి మద్దతు ప్రకటిస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి